LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

# జమీన్ రైతు

D.R. UTTHAMA DAYS INN

డి.ఆర్. ఉత్తమలో విందుల పసందు

- ప్రతిరోజు ఉదయం బ్రేక్‌ఫాస్ట్ (7.00 గం. నుండి 10.30 గం. వరకు) మధ్యాహ్నం వెజిటేరియన్ మరియు నాన్ వెజిటేరియన్ థాళి (Express Lunch) (12.30 గం. నుండి 3.30 గం. వరకు)
- ప్రతిరోజు వెజ్, నాన్‌వెజ్ ఐటమ్స్‌తో బఫే డిన్నర్ మరియు లంచ్.
- రాత్రి 11.30 గంటల తర్వాత మిడ్‌నైట్ బిర్యానీ, Paya with Appam, Mutton Curry with Dosa, Chicken Curry with Dosa సాఫ్ట్‌డ్రింక్స్ మరియు ఐస్‌క్రీమ్స్ టేబుల్‌ను ముందుగానే రిజర్వ్ చేసుకోండి.

Phones : 317777 - 10 Lines

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు | సంపుటి : 72 | సంచిక : 43 | 19.10.2001 శుక్రవారం | 12 పేజీలు | విడిప్రతి : రూ.2.00లు | జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి



నెల్లూరు ఆనకట్టపై ఉరవళ్లు, పరవళ్లుగా ప్రవహిస్తున్న పెన్నమ్మతల్లి.

# నిన్న కరవు విలయం - నేడు జలప్రళయం

నెల్లూరు జిల్లా రైతాంగంతో చెలగా టాలాడడం ప్రకృతికి ఎప్పుడూ సరదా కాలక్షేపమే; తరచు అది "పల్లికి ప్రాణ సంకటం" వలె పరిణమించడమూ మామూలే. మొన్న సోమవారం కురిసిన కుంభవృష్టి - ఈ కోవకు చెందినదే!

రెండేళ్లకు పైనుంచి జిల్లాలో వానలు లేవు. అడపాదడపా చిరు జల్లులు తప్ప, పట్టుమని ఒక పదను వాన కురవలేదు. కరవుతో జనం విలవిలలాడి పోయారు. సగం గ్రామాల లో నారు మడులకూ నీళ్లు అందలేదు. భూగర్భ జలమట్టం అడుగంటిపోయి మోటార్లు మూలనపడ్డాయి. రాపూరు, ఉదయగిరి, వెంకటగిరి వంటి పల్లెలలో జనం మంచినీళ్లకూ అల్లాడి పోయారు.

ఆదివారం సాయంత్రం వరకు అదీ పరిస్థితి; తెల్లవారేసరికి పరిస్థితి తారుమారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుఫాన్‌గా మారి, ఉన్న ట్లుండి తీరం దాటేసింది. దానితో 24 గంటల పాటు ఏకధాటిగా వాన; కుండ లతో క్రుమ్మరించినట్లు వుండిందే తప్ప - ఆకాశం నుంచి చినుకులు రాలినట్లు కన్పడలేదు. ఒక్క గంట విడుపు ఇవ్వ లేదు. ఆ ధారాపాతానికి జిల్లాలోని వాగులు, వంకలు పొంగి పరవళ్లు త్రొక్కాయి. కడపలోనూ అదే పరిస్థితి కావడంతో పెన్నమ్మ తల్లి ఉరవళ్లు తొక్కింది. పాపాఘ్ని, చెయ్యేరు, బొగ్గేరు, కుందు తదితర ఉపనదులన్నీ గట్లు త్రెంచుకొని ప్రవహించాయి. కైవల్య, పాముల కాల్వ, పంబలేరు, చల్లకాలువ, మామిడికాలువ, కాళంగి, కండ్లేరు, సైదా పురం వాగు, స్వర్ణ ముఖి నది. అదీ ఇదీ అని ఏమిటి - ప్రతి ప్రకృతి సహజ నీటి వనరూ ఉప్పొంగాయి.

ఫలితం - జిల్లాలో ఎటు చూసినా నీళ్లే! పల్లెలు, పట్టణాలు తేడా లేకుండా యావత్తు జిల్లా ఒక జల సముద్రం వలె మారిపోయింది. చెరువులు తెగాయి, కాలువలకు గండ్లు పడ్డాయి. రోడ్లు కోసుక పోయాయి. రైలు కట్టలు ఇసుక కుప్పల వలె కరిగిపోయాయి.

ఒక్క రోజులో ఇంతటి తల క్రిందుల మార్పు తట్టుకోవడం ఎవరికి సాధ్యం! నిన్నటిదాకా కరవుతో అల్లాడిన గ్రామాలు, నేడు వరదతో మునిగిపోవడం ఎంత కష్టం? ఈ జల ప్రళయానికి జిల్లా ప్రజానీకం, మరీ ముఖ్యంగా రైతాంగం ఎంతగా విలవిలలాడి పోతు న్నదో వర్ణించడానికి మాటలు చాలడం లేదు.

## నెల్లూరు జిల్లాతో ప్రకృతి చెలగాటం

నెల్లూరు ఆనకట్ట మీద 25 అడుగుల ఎత్తులో పారింది పెన్న. ఆ దృశ్యం చూసే వారికి వళ్లు జలదరించి పోయిందంటే నమ్మండి. 1946లో ఆనకట్ట వద్ద రికార్డయిన అత్యధిక ప్రవాహ మట్టం 28 అడుగులు; తిరిగి అంతటి వరద ఇదే ప్రథమం. రంగనాథస్వామిని సైతం తన జలంతో జలకాలాడించింది పెన్నమ్మ తల్లి గర్భ గుడిలోనూ నీళ్లే. పొట్టేపాళెం నుంచి వెంకటేశ్వర పురం వరకు పొర్లుకట్ట దిగువన వున్న ఇళ్లన్నీ నీళ్లలో నాని పోయాయి. కొన్ని వేల మందిని అక్కడ నుంచి తరలించవలసి వచ్చింది.

ఈ వరదకు గూడూరు, రాపూరు, వెంకటగిరి నియోజకవర్గ గ్రామాలు అధికంగా నష్టపోయాయి. గూడూరు టౌన్‌కు ఈ మధ్య నిర్మించిన మినీబైపాస్ రోడ్‌కు సరైన డ్రైనేజి వసతి పెట్టకపోవ డంతో చల్ల కాలువ నీళ్లు ఊరికి - రోడ్డుకు మధ్య పైకి ఎగదన్నాయి. దాని ప్రభావంతో గూడూరు జలదిగ్బంధనమై పోయింది.

మనుబోలు ప్రాంతంలో కండ్లేరు, పంబలేరులు తమ ప్రతాపం చూపిం

కొరవ 7వ పేజీలో



పెన్న నీళ్లలో జలకాలాడుతున్న రంగనాథుడు.

C CHANNEL కై ఎదురుచూస్తున్న నెల్లూరు, కోవూరు పట్టణ ప్రజలకు, ఆపరేటర్లకు

## శుభవార్త!

STAR TV, RAHEJAS ల భాగస్వామ్యంతో నడుపబడుతున్న HATHWAY CABLE & DATACOM PRIVATE LIMITED వారి C CHANNEL తో సహా 60 ఛానల్స్ అతి త్వరలో నెల్లూరు, కోవూరు పట్టణ ప్రజలకు అందిస్తున్నాము. 60 ఛానల్స్ 50 రూ. నుండి 70 రూ. ప్రతి ఇంటికి అందజేయుటకు నాణ్యమైన EQUIPMENT వాడి, నమ్రతగా ప్రతి ఇంటికి అనుక్షణం అందుబాటులో వుండి, సేవలందించగలిగిన ఆపరేటర్లు కావలెను. కేవలం 65 మందికే పట్టణంలో ఈ వ్యాపార అవకాశం. మీకు బాగా పరిచయం వున్న ప్రాంతానికై నేడే అప్లై చేయండి. శాటిలైట్ ఛానల్స్‌తో పోటీపడేలా సీరియల్స్, సినిమాలు, ప్రోగ్రాములు, వేడివేడి వార్తలతో కేబుల్ ప్రోగ్రామ్స్‌తో ప్రారంభించి INTERNET, CABLE TELEPHONY, PAY PER VIEW వంటి అధునాతన సర్వీసులు అందజేసే దిశగా పయనించబోతున్నాము. ఎన్నో సంవత్సరాలుగా మీ అందరి అందుబాటులో నున్న కేబుల్ టి.వి. ప్రోగ్రామ్స్ కన్నా మరింత నాణ్యత కోసం OPTICAL FIBER, DIGITAL ADDRESSABLE EQUIPMENT, అత్యాధునిక TECHNOLOGYతో మీ ముందుకు వస్తున్నాము. మీ ఆశీస్సులు ఆశిస్తూ...

HATHWAY CABEL & DATACOM PRIVATE LIMITED
3-6-290/21, II Floor, Sadhana Building, Hyderguda, Hyderabad - 500 029. Phone : 040 - 6627949, Cell : 98481 44926

S.S. NET WORK
16/1064, POGATHOTA
NELLORE - 524 001

### తుఫాన్ ముట్టడి సమయంలో కండ్లేరులో విలాసాలా?

# ఈ అవమానం స్వయంకృతాపరాధం!

జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను హఠాత్తుగా బదలీ చేశాడు ముఖ్యమంత్రి చంద్రబాబు. 18తేది సాయంత్రం ఫ్యాక్స్ ఉత్తర్వులతో ఆయన్ను సాగనంపారు. కొత్త కలెక్టర్‌గా మహబూబ్‌నగర్ జిల్లా నుంచి అనంతరామును నియమించారు.

ప్రవీణ్‌కుమార్ గారి బదలీ ఆకస్మికమే గానీ, ఆశ్చర్యకరం మాత్రం



కాదు. ఆయన బదలీ కోరిక ప్రతి ఎమ్మెల్యేలో వుండింది. కాని ముఖ్యమంత్రి విన్పించుకోలేదు. మాజీ చీఫ్ సెక్రటరీ నాగి మాధవరావు అల్లుడు కావడంతో కొంత తటపటాయింపు చూపారింతకాలం. కాని 17తేది ఉదయం తాను వరద పర్యటనకు గూడూరు వస్తే - రోడ్డు బాగాలేదని కలెక్టర్ నెల్లూరులోనే వుండిపోవడంతో చంద్రబాబుకు చిర్రెత్తుక వచ్చింది. పైగా నెల్లూరు నుంచి ఎస్పి వంటి అధికారులే కాక, ప్రాత్రేయులు సైతం రాగల్గినప్పుడు కలెక్టర్ ఆ కుంటిసాకు చెప్పడం కొట్టొచ్చినట్లు కన్పడింది. కేవలం గూడూరుకు రాకపోవడమే ఈ బదలీకి కారణం కాదు; జిల్లా మొత్తం వరదతో తీన్నారై పోయిన సమయంలో సర్వం తానై సహాయ కార్యక్రమాలు చేపట్టవలసిన కలెక్టర్ - నిశ్చేష్టుడై కూలబడి పోవడం కూడా ఆయనపై ముఖ్యమంత్రి విరక్తికి కారణమైంది.

నిజంగా కలెక్టర్ చేసింది పెద్ద తప్పు; క్షమించరాని పొరపాటు. 14తేది సాయంత్రానికే అల్పపీడనం, తుఫాన్‌గా మారుతున్నదన్న సూచనలు అందాయి. దాని ప్రభావం నెల్లూరుపై వుంటుందనీ తేలింది. 15తేది సోమవారం మధ్యాహ్నానికి వర్షం ప్రారంభమైంది. రాత్రికి జిల్లా యావత్తు తుఫాన్ వాతావరణం ఏర్పడి పోయింది. ఏ కలెక్టరైనా ఆ పరిస్థితుల్లో తాను అప్రమత్తుడై అధికార యంత్రాంగం సమస్తాన్నీ సర్వ సన్నద్ధం చేయడం తప్పనిసరి. గతంలో సుజాతరావు, జన్నత్‌హుస్సేన్, కె.రాజు, సాంబశివరావు వంటి కలెక్టర్లు తుఫాన్ హెచ్చరిక రాగానే రాత్రీ పగలు నిద్రమాని ఆఫీసులోనే వుండిపోయేవారు.

కొరవ 7వ పేజీలో

# దోపిడీ తప్పుకాదు కాని దాన్ని వ్రాయడం నేరమట!

గత రెండు మూడు వారాలుగా జమీన్‌రైతులో ధారావాహికంగా వస్తున్న మునిసిపల్ అవినీతి కుంభకోణం వార్తలపై ఛైర్మన్ శ్రీమతి అనురాధ ఆక్రోశం, వెళ్లగ్రక్కుతున్నారు; కళ్లనీళ్ల పర్యంత మౌతున్నారు. తనపై అవినీతి ఆరోపణలు రుజువు చేస్తే ట్రంకురోడ్డులో ఉరి పోసుకుంటానని ఆవేశపూరిత ప్రకటన చేశారామె. ఒక ఆడపడచు కంట నీరొలికించడం మా లక్ష్యం కాదు. కాని కేవలం ఆరోపణలు వ్రాసినందుకు ఆవేదన తప్ప, అవినీతి నిర్మూలనకు పూనిక కన్పించడం లేదామెలో! ఆమెలో ఆ పరివర్తన వస్తే మునిసిపాలిటి చక్కబడుతుంది; ఊరు బాగుపడుతుంది. అది జరగడం లేదన్నదే మా బాధ.

మేము ప్రచురించిన అవినీతి కథనాలలో ఒక్కదానినీ ఖండించడం లేదు ఛైర్మన్‌గారు. పైపెచ్చు సిమెంట్ రోడ్ల పేరిట బూడిద రోడ్లు వేసినమాట నిజమని అంగీకరిస్తున్నారు. తతిమా వాటి పట్ల మౌనం వహిస్తున్నారు. కాబట్టి వాటికి అర్ధాంగీకారమనే భావించాలి. మునిసిపాలిటి సొత్తును దోచుకోవడం తప్పులేదు కాని, ఆ దోపిడీని పత్రికలో వార్తగా వ్రాయడం మాత్రం తనను వ్యక్తిగతంగా వేధించడమౌతుందని ఆవేదన చెందడం సమంజసమా?

నిజానికి మునిసిపల్ అవినీతి గనికి సంబంధించి ఇప్పటి వరకు వ్రాసింది చాలా తక్కువ; ఊట బావిలో నీరు వూరినట్లు తెలుసుకొనే కొద్దీ, కొత్త కొత్త కుంభకోణాలు వెలికి వస్తున్నాయి.

> **నెల్లూరు మునిసిపల్ అవినీతి గని**
>
> - బ్లీచింగ్ పేరుతో నెలకు పదిలక్షలు గుటకాయ స్వాహా!
> - కాలిపోయిన ట్యూబ్‌లైట్లే కొత్తవిగా కొనుగోలు!
> - లేని కాల్వలకు కాంట్రాక్టరుకు బిల్లు!

మునిసిపల్ కొళాయిలకు వదిలే నీటిలో బ్లీచింగ్ పౌడరు కలపడం అలవాటు. ఆ ఖర్చు ఏడాదికి ఐదారు లక్షలకు మించదు. కాని అనూరాధమ్మ గారు ఛైర్మన్ అయిన తర్వాత బ్లీచింగ్ వ్యయం పాపపు కొండవలె పెరిగిపోతున్నది. మొన్న మే నెల 4తేది ఒకే ఒక రోజు మూడు బ్లీచింగ్ సరఫరా కంపెనీలకు 10,08,376 రూపాయలు (ఓచరు నంబర్లు 646 నుంచి 650 వరకు) చెల్లించారు. అంతకు క్రితం నెలలో మరొక 10 లక్షలా 14వేలకు (ఓచరు నంబర్లు - 437, 439, 440) చెక్కులిచ్చారు. ఇరవై లక్షల ఖర్చు పెట్టారు కాని, ఇరవై గ్రాముల బ్లీచింగ్ కూడా మునిసిపల్ స్టోరుకు రానే లేదు.

భక్తవత్సలనగర్‌లో కాలువల నిర్మాణం పేరిట తిరుపతినాయుడు అనే కాంట్రాక్టర్‌కు 6,89,497 రూపాయల చెక్కు ఇచ్చారు. అయితే ఆ కాలువలు ఎక్కడ వున్నాయో చెప్పేవారు కన్పడరు లేదు. దోమల నిర్మూలనకు వాడే ఫాగింగ్ మెషిన్ వాడి కొన్ని సంవత్సరాలు గడుస్తున్నది. కాని ఈ ఏడాదిలో దీని రిపేర్ల పేరిట లక్షా అరవై వేలు బిల్లు వ్రాశారు.

చెప్పుకొంటూ పోతే ఇటువంటి బిల్లులు, చెక్కులు అసంఖ్యాకంగా కన్పడుతున్నాయి. సరాసరిన రోజుకి లక్ష రూపాయలపైన స్వాహా అయిపోతున్నది పురపాలక సంస్థ ధనం. వీటి ఫలితంగా ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి

కొరవ 7వ పేజీలో


## పోలీసు అమరవీరుల సంస్మరణ దినం

అక్టోబరు - 21

ప్రజాసేవ చేస్తూ
విధి నిర్వహణలో
ప్రాణాలర్పించిన
పోలీసు సోదరులకు
మా సంస్మరణ



అజరామరం
మీ అనన్యత్యాగం!
అందుకోండి
మా నీరాజనం!!

మీ రేపటి కోసం ఈ రోజు ప్రాణాలర్పించిన మన పోలీసు వారికివే మా నీరాజనాలు

**నెల్లూరు జిల్లా పోలీసు శాఖ**

E. PRABHUDAS, B.Sc., (Ag.) -- Secretary-cum-Treasurer

EDUCATIONAL INSTITUTIONS :: VEDAYAPALEM :: NELLORE-4

# అవి అసమర్ధుల ప్రేలాపనలు

పెన్నా డెల్టాకు సోమశిల నుంచి సాగునీరు సరఫరా చేసే అధికారం జిల్లాలో అధికారులదేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. అసమర్ధులు పని చేయడం చేతకాని అధికారులు ఈ విషయంలో నిర్ణయం తీసుకోలేక బాధ్యతను తమపై నెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమశిల భూసేకరణకు నిధుల కొరత లేదని కూడా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గూడూరు డిఎస్ఆర్ కమ్యూనిటీ హాల్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కర్నూల్, కడప జిల్లాలలో భారీ వర్షాలు పడడం వల్ల సోమశిలకు ఒక్కరోజులోనే 60టిఎంసిల నీళ్లు వచ్చాయి. వీటిని

## జిల్లా అధికార్లపై సి.ఎం. చిందులు

అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల ఒక్కసారిగా వదలడం వల్ల గందరగోళం నెలకొనింది. సోమశిలకు పూర్తి సామర్థ్యం తెచ్చిపెట్టేలా భూసేకరణ పూర్తి చేసి పెడతామంటే ప్రతిపక్షాలు అనవసరంగా కొన్ని కేసులను కోర్టులో వేసి ప్రభుత్వాన్ని చికాకు పెడుతున్నాయి. ఎటువంటి పరిస్థితులలోనైనా రెండేళ్ల ప్రాజెక్టులో పూర్తి సామర్థ్యంతో నీటిని నిల్వచేసేలా చర్యలు చేపడతానన్నారు. తాను పర్యటనకు వస్తున్నదని తెలిసి కూడా కలెక్టర్ రాకపోవడంపై ముఖ్యమంత్రి మండిపడ్డారు.

కొరవ 8వ పేజీలో



గూడూరులో వరద బాధితులకు ఆర్థిక సహాయం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. ప్రక్కనే మునిసిపల్ ఛైర్మన్ కన్నలత కూడ ఉన్నారు.

# లోఓల్టేజి జబ్బుకు 6 కోట్లు

పొదలకూరు, కలువాయి, చేజర్ల మండలాల్లో విద్యుత్ సరఫరాలో లోఓల్టేజి సమస్యను తొలగించేందుకు 6కోట్ల రూపాయల వ్యయంతో రెండు విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేయించినట్లు రాపూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. పొదలకూరు మండలం ఆర్.వై.పాళెం గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కార వారోత్సవాల్లో భాగంగా సోమవారం జరిగిన విద్యుత్ అదాలత్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ రెండు సబ్‌స్టేషన్లను ఆదూరుపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తారని. వీటి నిర్మాణాల కోసం స్థలసేకరణ జరిగిందని చెప్పారు. వ్యవసాయ రంగానికి 12 గంటలు విద్యుత్ సరఫరా చేస్తామని ముఖ్యమంత్రి చేసిన ప్రకటన అమలు కాలేదని,

## జిల్లావార్తలు

ప్రస్తుతం యిచ్చే తొమ్మిది గంటలైనా సరఫరా మధ్యలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని ఆయన విద్యుత్ శాఖాధికారులను కోరారు. పూరిళ్ల మీదుగా విద్యుత్ వైర్లు వెళ్తున్నందు వల్ల గాలులు వీచే సమయంలో తీగలు రాసుకొని ఇళ్లపై నిప్పు రవ్వలు పడి ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ఇళ్ల మీదుగా విద్యుత్ వైర్లు రాకుండా చూడాలని కోరారు. ఆర్.వై.పాళెం ఎస్సీ కాలనీకి వెంటనే విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పొదలకూరు మాజీ సమితి అధ్యక్షుడు కాకాని రమణారెడ్డి మండలాధ్యక్షుడు నోటిమాలకొండారెడ్డి, ఎడిఇవి నాగరాజు, ఎ.ఇ. అంజిరెడ్డిలు ఈ సమావేశంలో మాట్లాడారు. అనంతరం విద్యుత్ వినియోగదారుల నుండి వినతి

కొరవ 8వ పేజీలో

# వరదబాధితుల్ని ఆదుకుంటాం

భారీ వర్షాల వల్ల దెబ్బ తిన్న గ్రామాల్లో ఒక్కో కుటుంబానికి 20కిజీల వంతున బియ్యం, ఐదు లీటర్ల కిరోసిన్ ఉచితంగా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించినట్లు రాష్ట్ర మంత్రులు చిక్కాల రామచంద్రరావు, ఆదాల ప్రభాకరరెడ్డి చెప్పారు. 18తేది కలెక్టరేట్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో సంయుక్తంగా మాట్లాడారు. అవసరమైన తక్షణ సహాయక చర్యలు చేపట్టడానికి ప్రతి మండలానికి ఒక స్పెషల్ అధికారితో పాటు నష్టం అంచనాకు మూడు నుంచి నాలుగు స్పెషల్ టీములను పంపామన్నారు. వాహనాల తోపాటు ఒక్కొక్క టీముతో ఐదుగురు అధికారులు వెళ్లి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేరవేసి సహాయక చర్యలు చేపట్టి, ఆహార పొట్లాలు, మంచినీటి ప్యాకెట్లు పంచడంతోపాటు మెడికల్ సిబ్బందితో

## చిక్కాల, ఆదాల

అవసరమైన మందులు పంచుతారు. వరద బాధితులను అన్నిరకాలుగా ఆదుకొంటారు. జాతీయ రహదారిలో నాలుగు చోట్ల గండిపడి వేలాది వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు

కొరవ 8వ పేజీలో


# పోలీసు అమరవీరుల సంస్మరణ దినం

అక్టోబరు - 21

ప్రజాసేవ చేస్తూ
విధి నిర్వహణలో
ప్రాణాలర్పించిన
పోలీసు సోదరులకు
మా సంస్మరణ



అజరామరం
మీ అనన్యత్యాగం!
అందుకోండి
మా నీరాజనం!!

మీ రేపటి కోసం ఈ రోజు ప్రాణాలర్పించిన మన పోలీసు వారికివే మా నీరాజనాలు

నెల్లూరు జిల్లా పోలీసు శాఖ

హాలీవుడ్ షూ సెంటర్, ట్రంకురోడ్డు, నెల్లూరు

ప్రొప్రయిటర్స్ : రామిరెడ్డి మాధవరెడ్డి, రామిరెడ్డి మనోహర్ రెడ్డి

## జలప్రళయం

మొదటి పేజీ తరువాయి

వాయి. దిగువ భాగంలో ప్రతి అంగుళం భూమిని రొయ్యల గుంటలుగా మార్చడంతో వరద ప్రవాహ గమనానికి దారి లేక ఊళ్లను ముంచెత్తింది. కట్టువపల్లి, బద్వేలు వెంకన్నపాళెం తదితర గ్రామాలకు ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. రెండు చోట్ల గ్రాండ్ ట్రంక్ రోడ్డుకు గండ్లు పడ్డాయి. గూడూరు బైపాస్ రోడ్డు సమీపంలోనూ హైవే తెగిపోయింది. ఇళ్లలోకి నీళ్లు ప్రవేశించాయి. కట్టువపల్లి, కొలను కుదురు గ్రామాల ప్రజలు మిద్దెల మీదకు ఎక్కారు. గురువారం సాయంత్రం వరకు వారికి తిండి, నీళ్లు, లేవు. ఒక్క ప్రభుత్వ అధికారి వారి దీనావస్థను పట్టించు కోలేదు. 18తేది మధ్యాహ్నం అతి కష్టం మీద రాపూరు ఎమ్మెల్యే రామనారాయణరెడ్డి మాత్రం ఆ గ్రామాలకు వెళ్లి ఓదార్చి వచ్చారు.

కండ్లేరు దిగువన - తిరుమలమ్మపాళెం, మొలకలపూడి తదితర గ్రామాలూ జల దిగ్బంధనానికి గురైనాయి. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఈ గ్రామాలకు నీళ్లలో ఈదుకొంటూ వెళ్లి వచ్చారు. పెన్నావడ్డున - వీర్లగుడిపాడు, బండారుపల్లి, కొలగట్ల, ఊటుకూరు పల్లెపాళెం, పల్లెపాడు, కుడితిపాళెం తదితర గ్రామాలన్నీ పెన్న ఉరవడికి విలవిలలాడిపోయాయి. నెల్లూరు టౌన్‌లో జాకీర్‌హుసేన్ నగర్ దగ్గర పెన్న పొర్లుకట్ట పూర్తిగా కోసుకపోయి, వరదనీళ్లు కాలనీలోకి ప్రవేశించి, కిసాన్ నగర్ వరకు ముంచెత్తాయి.

మంగళవారం తుఫాన్ తీరం దాటి, అదే రోజు వరదలు ముంచెత్తితే శుక్రవారం వరకు జిల్లా అధికార యంత్రాంగం తేరుకోలేదు. అప్పటికీ జిల్లా మంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి ఒక ప్రక్క, రోడ్ల మంత్రి విజయరామారావు మరొక ప్రక్క తాము మంత్రులమన్న సంగతి మర్చిపోయి, నీళ్లలో నానుతూ క్రింది స్థాయి అధికారులను పురమాయించి పనిచేయించడంతో ఆ మాత్రం సహాయ కార్యక్రమాలు జరిగాయి. శుక్రవారం పొద్దున ఒక హెలికాప్టర్ తెప్పించి మనుబోలు గ్రామాలలో 15వేల అన్నం పొట్లాలు జారవిడిచారు. కొన్ని సైనిక బోట్లు తెప్పించారు.

జిల్లా మొత్తం మీద 312 చెరువులు తెగాయని అంచనా. దాదాపు రెండు వందల చోట్ల రోడ్లకు గండ్లు పడ్డాయి. 12 మంది మరణించారు. వీరిలో ఇద్దరి చావుకు కారణం - కరెంట్ షాక్; పది మంది వరకు కాలువలు దాటుతూ కొట్టుకపోయారు. చాలా చోట్ల విద్యుత్ స్తంభాలు వాలిపోయాయి. తడ ప్రాంతంలో చెట్లు విరిగి రోడ్లకు అడ్డంపడ్డాయి.

వ్యవసాయపరంగా అధిక నష్టం - నిమ్మతోటలకు! రాపూరు, గూడూరు నియోజకవర్గాలలోనే వంద చెరువులు తెగడంతో ఆ నీటి ఉధృతికి వేళ్లతో సహా పెకలించుక పోయాయి నిమ్మ చెట్లు. రొయ్యల గుంటలకు జరిగిన నష్టం వర్ణించతరం కాదు. కొన్ని వేల ఎకరాలలో రొయ్యల చెరువులు నీళ్లలో మునిగిపోయాయి. కోట్లాది రూపాయల రొయ్యలు సముద్రం పాలైనాయి. అసలే ధరలేక, జబ్బులు నివారణ కాక నష్టాల పాలై వున్న రైతులకు ఇది కోలుకోలేని దెబ్బ.

సోమశిల ప్రాజెక్టు సైతం తీవ్రమైన వత్తిడికి లోనైంది ఈ వరదకు. ఒకే రోజు, ఇంచుమించు మూడు లక్షల క్యూసెక్కుల ప్రవాహం వచ్చి పడడంతో అధికార్లు, ఇంజనీర్లు బిత్తరపోయారు. ఆ తికమక నుంచి వారు తేరుకునే లోపలే రిజర్వాయర్ నీటి నిలువ 45టిఎంసిలకు పెరిగిపోయింది. దానితో వెనుక తట్టు కడప గ్రామాలు జలసమాధి అయిపోయాయి. అప్పుడు కల మేలుకొని ఉన్నట్లుండి క్రస్ట్ గేట్లన్నీ ఒకేసారి ఎత్తేశారు. దానితో ప్రాజెక్టు నుంచి నీళ్లు - కాల సర్పం పడగ విసిరిన రీతిలో విరుచుక పడ్డాయి. కన్ను మూసి-తెరిచే లోపల నెల్లూరు ఆనకట్ట వరకు వరద ముంచెత్తింది.

కడప, కర్నూలు గ్రామాలలో వానలు పడితే ఏ ఏ ఉపనదులకు నీళ్లు వస్తాయో, వాటి ఉధృతి, పరిమాణం ఏమిటో స్పష్టమైన రికార్డులున్నాయి. ఏ దశలో ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలో, ఎప్పుడెప్పుడు ఏ ఏ గేట్లు తెరవాలో నిర్దేశాలున్నాయి. కాని ఒక్క అధికారీ వాటిని పట్టించుకోలేదు. దాని ఫలితమే ఈ ఉపద్రవం. ప్రాజెక్ట్ మీద అంతటి వత్తిడి పెంచడం ప్రమాదకరమని తెలిసి నిర్లక్ష్యంగా ప్రవర్తించిన అధికార్లు, ఇంజనీర్లపై కఠిన చర్యలు తీసుకోవడం అవసరం. నిజానికి అధికారులు మెలకువగా వ్యవహరించి వుంటే ఈ వరద వల్ల ఇంత నష్టం జరిగి వుండేది కాదు; ఇన్ని వేల మంది జనం అల్లాడి పోయే వారు కాదు.

## కలెక్టర్

2వ పేజీ తరువాయి

అయితే - మే, జూన్ నెలల్లో మిడిమేళంగా ఎండ కాసే సమయంలో తుఫాన్ జాగ్రత్తల పేరిట ఒకటికి నాలుగు సార్లు సమావేశాలు జరిపి, హడావుడి సృష్టించిన ప్రవీణ్‌కుమార్ గారు తుఫాన్ ప్రారంభమయ్యే సమయానికి కండ్లేరు గెస్ట్‌హౌస్‌లో విందులు, విలాసాలలో మునిగి తేలుతుండినారు. సోమవారం ఉదయాన్నే ఒక ప్రైవేటు టాటా సుమో వాహనం ఎక్కి; చేపలు, మాంసం వంటివి అందులో నింపుకొని కండ్లేరుకు వెళ్లారాయన. ఆయనకు తోడు నిచ్చేవారు వేరే వాహనాలలో గెస్ట్‌హౌస్‌కు చేరుకున్నారు. ఆ వినోదంలో మునిగిపోయిన కలెక్టర్ గారికి తుఫాన్ ధ్యాసే పట్టలేదు. 16తేది ఉదయం 10 గంటలకు ఆయన నెల్లూరుకు తిరిగి వచ్చేసరికి తుఫాన్ తీరం దాటిపోయింది. పెన్నకు వరద వచ్చేసింది; సోమశిల నిండిపోయింది. ఇటువంటి విపత్కర పరిస్థితులలో చేపట్టవలసిన చర్యలు సూచించేవారు లేక తతిమా జిల్లా అధికారులు నిర్లిప్తంగా వుండిపోయారు.

ఏమి జరిగిందో, ఏమి జరుగుతున్నదో తెలుసుకొని తేరుకొనే సమయం కలెక్టర్‌కు లభించలేదు. తుఫాన్ అనుభవం ఇదే ప్రథమం. దానితో తికమకపడిపోయాడు. అసలే అయోమయం మనిషి; కండ్లేరు విడిది గెస్ట్‌హౌస్‌తో మరి గందరగోళానికి గురైనాడు. చివరకు అది ఆయన బదలీకి దారి తీసింది.

ఆయన జిల్లాకు వచ్చి కేవలం 15నెలలు మాత్రమే గడిచాయి; ఇంత స్వల్ప వ్యవధిలో ఇంత వివాదాస్పదుడైన కలెక్టరు - ఇటీవల కాలంలో ఎవరూ లేరు. ఇంత అవమానకర పరిస్థితులలో జిల్లా వదలి వెళ్లవలసి రావడమూ బాధాకరం. ప్రవీణ్‌కుమార్ వ్యక్తిగతంగా మంచి మనిషే; కాని అధికార నిర్వహణలో అనుభవ రాహిత్యం, అయోమయ ప్రవర్తన, నిర్లక్ష్యవైఖరి, అసమర్థత, ఆయన్ను ప్రజలలో చులకన చేశాయి. సిగ్గుతో తలవంచుకొని రైలెక్కవలసిన పరిస్థితి తెచ్చిపెట్టాయి. పాపం - ప్రవీణ్ కుమార్!

**జండూవారి నిత్యంచూర్ణ**

**మలబద్ధకానికి రామబాణం లాంటి చికిత్స**

ఇది కడుపు నొప్పి, ఉబ్బరం, గ్యాస్ ట్రబుల్, మంట, పులి తేన్పులు, ఆకలి లేకపోవుట మొదలగు బాధలను సత్వరం నివారించి, జీర్ణశక్తిని పెంచి, అజీర్తిని పోగొట్టి ఆకలిని పెంచును.

**పోలీసు అమరవీరుల సంస్మరణ దినం**

అక్టోబరు - 21

ప్రజాసేవ చేస్తూ
విధి నిర్వహణలో
ప్రాణాలర్పించిన
పోలీసు సోదరులకు
మా సంస్మరణ



అజరామరం
మీ అనన్యత్యాగం!
అందుకోండి
మా నీరాజనం!!

మీ రేపటి కోసం ఈ రోజు ప్రాణాలర్పించిన మన పోలీసు వారికివే మా నీరాజనాలు

A

**నెల్లూరు జిల్లా పోలీసు శాఖ**

# ఆహ్వానము



జగద్గురువులు శ్రీశ్రీశ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు ఆశీర్వదించిన నూతన కళ్యాణ వేదిక

# శ్రీ సాయి కళ్యాణ మండపం

ప్లాటు నం. 853, చంద్రా టవర్స్, మాగుంట లే అవుట్, బైపాస్ రోడ్డు, నెల్లూరు

సెంట్రలైజిడ్ ఎయిర్ కండిషన్డ్




శుభారంభం

26-10-2001

శుక్రవారం ఉ॥ గం॥ 9 లకు

## హృదయపూర్వక కృతజ్ఞతలు

- మా వినతిని మన్నించి, మమ్ము ఆశీర్వదించి మా నూతన కళ్యాణ మండప సందర్శనకు త్వరలో విచ్చేయనున్న జగద్గురువులు, కంచి కామకోటి పీఠాధిపతులు **శ్రీశ్రీశ్రీ జయేంద్ర సరస్వతి స్వామి వారికి, శ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారికి** సవినయముగా కృతజ్ఞతలు తెలియజేసుకొనుచున్నాము.
- మాకు ఆర్థిక వనరులను అందించిన **ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్,** బ్రాంచి మేనేజరు **శ్రీ ఆర్. సుబ్బారావు గారికి,** డిప్యూటీ బ్రాంచి మేనేజరు **శ్రీ ఎస్. తిరుపయ్య గారికి,** లీగల్ ఆఫీసర్ **శ్రీ మల్లికార్జునరెడ్డి గారికి** మరియు ఇతర ఆఫీస్ సిబ్బందికి...
- **Shri AMRISH KUMAR GOEL,** Chief Architect, **M/s. Goel & Associates,** Mumbai వారికి...
- **Shri VIKAS V. GOKHALE,** Consulting Engineer, **M/s. Associated Consultants,** Thane వారికి ...
- నిరంతరం శ్రమించి సకాలములో నిర్మాణాన్ని పూర్తికావించుటకు సహకరించిన మిత్రులు, శ్రేయోభిలాషులైన **శ్రీ బి. వేణుగోపాల్,** Dy. Executive Engineer (R & B) **వారికి, Shri K.N. RAJU, M/s. S.R. Associates** వారికి ...
- **Carrier Air Conditioners** మరియు **Sigma Engineering Corporation** సిబ్బంది, విజయవాడ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు.
- ఈ నిర్మాణ కార్యక్రమంలో మమ్ము అన్ని విధాలుగా ప్రోత్సహించి, అన్ని వేళలా సలహా, సహాయ, సహకారములను అందించిన హితులు, శ్రేయోభిలాషులు **శ్రీ చెరుకుపల్లి పిచ్చిరెడ్డి గారికి, శ్రీ చెరుకుపల్లి తిరుపాల్ రెడ్డి గారికి,** మిత్రులు మరియు చార్టర్డ్ ఇంజనీర్ **శ్రీ యం. నగేష్ రెడ్డి గారికి, శ్రీ పి. వెంకటప్పయ్య** (ఆంధ్రా బ్యాంకు) గారికి, చార్టర్డ్ అకౌంటెంట్ **శ్రీ టి. శ్రీనివాసులు గారికి,** గురుతుల్యులు **శ్రీ టి. వెంకట్రావు** (రిటైర్డ్ హెడ్‌మాస్టర్) గారికి మరియు శ్రీ సింహపురి కళ్యాణ మండపముల అసోసియేషన్ (రిజిస్టర్డ్) ప్రెసిడెంట్ **శ్రీ ముక్కాల సత్యనారాయణ గారికి,** సెక్రటరీ **శ్రీ రాజా శ్రీనివాసరావు గారికి** మరియు ఇతర కార్యవర్గ సభ్యులకు, సింహపురి హైరర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులకు, **శ్రీ సాయి గ్యాస్ ఏజెన్సీ, H.P. గ్యాస్ డిస్ట్రిబ్యూటర్స్, గూడూరు సిబ్బందికి** మా హృదయపూర్వక కృతజ్ఞతలు.
- కళ్యాణ మండప నిర్మాణమును పూర్తిచేయుటలో సహకరించిన ప్రతిఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము.
- మెటీరియల్స్ సప్లయర్లకు, డీలర్లకు మరియు నిర్మాణములో పాలుపంచుకొన్న ప్రతిఒక్కరికీ మా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

మీ ... శ్రీమతి & శ్రీ చింతా చంద్రన్

**గమనిక : 26-10-2001 తేది శుక్రవారం ఉదయం 9-00 గంటలకు శ్రీ అలివేలుమంగా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి పూజకు హితులు, శ్రేయోభిలాషులు విచ్చేసి శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించమని కోరుతున్నాము.** విందు : 11- 00 గం॥లకు

శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు మా కళ్యాణ మండపం సందర్శించు శుభదినమును, పూజాకార్యక్రమ వివరములను త్వరలోనే పురప్రజలకు తెలియజేయగలవారము.